# తీరని కోరిక

గంటి వెంకట రమణ

స్టాఫ్ రూమ్‌లో కొత్తవ్యక్తిని చూసి అడుగు ముందుకు వేయబోయిన జయ వెనక్కి వేసి వీధిలోనే నిలుచుండి పోయింది. హెడ్‌మిస్ట్రెస్ అప్పటికి రాలేదు. టైమ్ తొమ్మిదిన్నర దాటలేదు. వేపచెట్టుక్రింద తలదించుకుని నిలుచుండి పోయింది జయ. ఆతను గదిబయటికి వచ్చి రెండు క్షణాలు అటూ యిటూ తచ్చాడి చివరికి స్టాఫ్‌రూమ్‌గుమ్మంమీద మోకాలు ఆన్చి రెండుచేతులూ ద్వార బంధానికి ఆసరాగా వేసుకుని జయకి వినిపించే స్థాయిలో అన్నాడు; 'నేను రాత్రి వచ్చేను. ఇక్కడి సెక్రటరీ మధు నా స్నేహితుడు. అతను యింత వరకూ రాలేదు. మీకేమైనా వివరాలు తెలుసాండీ'

ఆతని కంఠంవిని జయ తలెత్తింది. ఆరడుగులపొడుగు, మంచి శీపీ, దర్పం, మొహంలో గిరిగీసిన అందంతో నిస్సహాయంగా సెక్రెటరీ గురించి అడుగుతూంటే క్రింది పెదవితో నవ్వుని బిగబట్టిఅతనివైపు చూస్తూ 'కొంచెం ఆగుతే హెడ్‌మిస్ట్రెస్ వస్తారు. యివాళే ఆలస్యం చేశారు. రోజూ యీవేల్టికి వచ్చేవారు ఆవిడ. సెక్రెటరీ ఈరోజు వస్తారు. పన్నెండుగంటలవరకూ ఆగాలి – మీరు,' అన్నది.

'అయితే మీరు యిక్కడ వర్క్ చేస్తున్నారన్నమాట. లాస్ట్‌టైమ్ వచ్చినప్పుడు మిమ్మల్ని చూడలేదు నేను. మాది నిజామాబాద్, అక్కడ నేను స్కూల్ యిన్‌స్పెక్టర్ని. హైదరాబాద్ పనిమీద వచ్చేను' ఆతను చెప్పుకుపోతున్నాడు. ప్రతి మాటలోనూ విరుపు, అందంగా పలికే వుచ్చారణ. జయ మొహాన్ని తిప్పుకుంది బలవంతంగా.

దూరంనుంచే నమస్కారం చేస్తూ వచ్చిన హెడ్‌మిస్ట్రెస్‌ని చూసి ఆశ్చర్య



పోయింది. సునందకి యెవరెటువంటి వారో పసిగట్టే స్వభావాన్ని దేవుడు వరంలా యిచ్చేడు. హెడ్‌మిస్ట్రెస్‌గా వున్నా కలుపుగోరుతనంగావుండే ఆవిడంటేఅందరికీయిష్టమే. జయరెప్పవేయకుండా చూస్తూ ఉండిపోయింది. అతను యెంతోసేపు మాట్లాడేడు. చివరికి విలుచుంటూ జయవైపు తిరిగి. 'మీకు పనికి వచ్చే లిటరేచర్ బుక్స్ కావాలంటే తీసుకోండి' అన్నాడు. జయ మాట్లాడలేదు. పదిగంటల ప్రాంతంలో చూసిన అతనిస్నేహం రెండుగంటలు కాక ముందే ధ్వజం యెత్తుతోంది. తన మనసులో అప్పటికప్పుడే గుట్టలు గుట్టలుగా పేరుకునే మాటల్ని పేర్చి మాలకట్టి అతని మెడలో వేయాలనే వూహ రాగానే సిగ్గుపడింది. ఆ కోరిక మరింత పటిష్ఠంగా పాతుకుపోయి అతనితో ఒకక్షణం మాట్లాడి తీరాలనే పట్టుదల వరకూ సాగగానే పిచ్చిదానిలా అయిపోయింది. అతను అందరికీ నమస్కారం చేస్తూంటే సెక్రెటరీ అప్పుడు వచ్చి

పరిచయంచేస్తూ అన్నాడు: 'ఇతను దేవేంద్ర; నాక్లోజ్ ఫ్రెండ్.'

రెండు చేతులూ జోడించేలోగానే సెక్రెటరీ మోటార్ సైకిల్ శబ్దం దద్దరిల్లింది. అతను గుమ్మం వరకూ వెడుతూ హెడ్‌మిస్ట్రెస్ వైపు చూస్తూంటే జయకంఠాన్ని పెగిలించుకుంది: 'మేడమ్' ప్లీజ్ - ఆయన్ని ఒక్కసారి పిలవరూ ?'

సునంద కళ్ళు జయని పరికించేయి. జయ అమాయకురాలు. మనసులో మాటని దాచుకోలేని ఆ పిల్లకి పాతిక నిండినా పసితనం పోలేదు. మొదటి నుంచీ జయపట్ల గౌరవం, ప్రేమా వున్నాయి సునందకి. 'నిజంగా అంటున్నావా? జయా' అన్నది కొంచెంసందిగ్ధంగా.

'అవును మేడమ్; ఒక్కసారి మీరు పిలుస్తున్నట్టు పిలవరూ. ఆయనతో ఒక్కమాట మాట్లాడుతాను'.

సునంద అతన్ని పిలిచింది. అతను లోపలికి వస్తూనే జయవైపుచూసి పిలిచారట. చెప్పండి - యేమిటి సంగతి ?' అన్నాడు నవ్వుతూ.

'మరేమీ లేదండి. మీరు నచ్చారు నాకు. అంతే.'

అతనికళ్ళు పెద్దవిగా అయిపోయాయి. ఆశ్చర్యంతో నోరు తెరుచుకుని నెమ్మదిగా అన్నాడు. 'ఎంత ధైర్యం మీకు- మరి వస్తాను' అతను కదిలివెడుతూంటే జయ నిశ్శబ్దంగా సాగనంపింది.

* * *

జయకళ్ళు ఆ రోజు జరిగిన సంఘటనలమీదనుంచి క్రమం తప్పి చేతిలో నలిగిపోయే వుత్తరాల వైపు మళ్ళేయి. అతను రాసిన వుత్తరాలు- అవి ఒకటి కాదు రెండుకాదు. అతని గుండెల్ని చీల్చి ఉక్కాన్ని దోసిట్లో నింపుకుని కౌగిలించుకున్న కుమ్మరించిన అనురాగపు దివ్యజ్యోతులు. కళ్ళల్లోంచి అవిరామంగా కారుతున్న నీటిని ఆపుచేయాలనే ప్రయత్నం చేయలేదు.

జయలక్ష్మిగారికి :

నా కన్నా చిన్నవాడు మీరు. నా ఆశీస్సులు మీకు; ఆ రోజు మిమ్మల్ని మొదటిసారి చూసినప్పుడే మీకు వుత్తరం రాయాలనిపించింది; కానీ-యేదో దొంగ భయం. నేను రాసినా మీరు అర్థంచేసుకుంటారా నన్ను. ఈ వుత్తరానికి మీరు జవాబు యిస్తే నాకు కొండంత ధైర్యం. నేను యెదురు చూస్తూంటాను.

ఇట్లు
దేవేంద్ర.

ప్రతి వుత్తరంలోనూ దేవేంద్ర పలకరిస్తూనే వున్నాడు. ఆడపిల్లని ఆకట్టుకునే అందంతో, విశాల వక్షస్థలంతో, నిశ్చలంగా నిలిచిపోయే చూపుల్తో జయలక్ష్మి హృదయంనిండా ఆక్రమించుకుని పీఠం వేసుకుని నరనరంలోనూ అణు